**Society for Elimination of Rural Poverty**
Government of Telangana
(Regd. No. 1311 of 2000)
4th Floor, Hermitage Office Complex, HUDA Building,
Adarshnagar, Hyderabad – 500 004.

**J.Rajeshwar Reddy**
**M.Tech.**
Director (ID for PwD)

Ph: 23298981
Fax: 23211848

**Circular No.34/ID for PwD/SERP/2016,Date: 22.03.2016**

విషయం:సెర్ప్ – ఐ.డి. ఫర్ పి.డబ్ల్యు.డి. – వికాసం కేంద్రం కార్యకర్త, సి.బి.ఆర్. వర్కర్, లైవ్లీ హుడ్ యాక్టివిస్ట్ (పారా ప్రొఫెషనల్) మరియు ప్రొఫెషనల్ విధులు, బాధ్యతలు – గురించి.

<<>>

వికాసం కేంద్రం (నైబర్ హుడ్ సెంటర్) అనగా వికలాంగులకు మనోవికాసం, పునరావాస సేవలు, వృత్తి పరమైన శిక్షణ మరియు సంపూర్ణ సమాచారం అందించే సమ్మిళిత కేంద్రం. ఈ కేంద్రం మండల మహిళా సమాఖ్య మరియు మండల వికలాంగుల సమాఖ్యలచే నిర్వహించబడుతుంది.

ఈ వికాసం కేంద్రం (నైబర్ హుడ్ సెంటర్) లో కార్యక్రమాలు నిర్వహించుటకు కేంద్రం కార్యకర్త, సి.బి.ఆర్. వర్కర్, లైవ్లీ హుడ్ యాకివిస్టు (పారా ప్రొఫెషనల్స్) మరియు ప్రొఫెషనల్స్ మండల మరియు జిల్లా స్థాయిలో పనిచేస్తునారు. వీరు నిర్వహించాల్సిన విధులు మరియు బాధ్యతలను క్రింద పొందు పరచడం జరిగినది.

**వికాసం కేంద్రం కార్యకర్త విధులు – భాధ్యతలు**

- ఉదయం 8గం|| ల నుండి సాయంత్రం 6 గం|| ల వరకు పనిచేయాలి.
- కేంద్రానికి హాజరవుతున్న ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు వారి జీవన నైపుణ్యాలను పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించవలెను.
- 30 మంది కి తక్కువ కాకుండా హాజరును చూసుకోవాలి.
- కేంద్రం లోని వస్తువులను అవసరమైన పిల్లలకు అందజేయడం, భద్రపరచవలెను.
- ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు రోజువారి కార్యక్రమాలపై శిక్షణలు ఇవ్వవలెను.
- పిల్లల రోజువారి వివరాలను నమోదు చేయవలెను.
- బుద్ధిమాంద్యత గల పిల్లల తల్లిదండ్రుల సమావేశాలు, వికాసం కేంద్ర కమిటీ సమావేశం ప్రతినెలా నిర్వహించవలెను మరియు మీటింగ్ మినిట్స్, తీసుకున్న నిర్ణయాలు పుస్తకంలో వ్రాయాలి.
- సెంటర్ ఖర్చులను రికార్డు చేసి నెలవారిగా సెంటర్ సి.సి./ఎ.పి.యం కు సమర్పించాలి.
- బుద్ధిమాంద్యత గల పిల్లల తల్లిదండ్రుల సంఘం (అసోసియేషన్) ఏర్పాటు చేయవలెను.
- సెంటర్ లోని రికార్డులు మరియు మెటీరియల్ జాగ్రత్త పర్చవలెను.
- కేసు స్టడీస్ ఫొటోలతో సహా తయారు చేయవలెను.

- ఈ సెంటర్ కు వచ్చే వికలాంగులకే కాకుండా అవసరమైన వారందరికీ వయసుతో నిమిత్తం లేకుండా సేవలు అందిచాలి.
- కేంద్రం లోని థెరపీ కి సంబందించిన వస్తువుల ద్వారా థెరపిస్ట ల సలహాపై పునరావాసం అందిచాలి.
- ఎదుగుదల లోపాలున్న పిల్లల తల్లిదండ్రుల కు కౌన్సిలింగ్ ఇస్తూ థెరపీ చేయించాలి.
- కేంద్రానికి వచ్చే వారందరికి సలహాలు సూచనలు ఇస్తూ ఆసరమైన వారికి ఏ సంస్థలకు వెళ్ళాలో చెప్పాలి.
- జాతీయ పండుగలు, బాలల దినోత్సవం, వికలాంగుల దినోత్సవం మొదలగు ప్రత్యేక రోజులలో ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంలో సహాయ పడాలి.
- సెంటర్ ని పూర్తి స్థాయిలో వికలాంగుల సమాచార కేంద్రంగా పనిచేసేలా చూడాలి.
- లోకల్ మెటీరియల్ తో (తక్కువ ధరలో/ఖర్చు లేని) వస్తువులను తయారు చేసుకోవాలి మరియు తల్లిదండ్రుల కు నేర్పించాలి.
- సెంటర్ కి రోజు వచ్చే వారి వివరాలు , కమిటీ వివరాలు చార్ట్ పై వ్రాసి అతికించాలి.
- స్థానికంగా వుండే వికలాంగులను సెంటర్ కు తీసుకురావాలి.
- త్రాగు నీరు, మరుగుదొడ్డి పరిశుభ్రంగా ఉండేలా చూడాలి.
- ప్రతీ ఆదివారం ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు సెంటర్ ను తెరచి సకలాంగులు, NHCకి వచ్చే వికలాంగులు ఆదుకునేలా చూడాలి.

<u>సి.బి.ఆర్. వర్కర్ విధులు – భాధ్యతలు</u>

- గ్రామాలలో ఎదుగుదల లోపాలు గల పిల్లలను (0-6 సం. లు) అంగన్వాడి కార్యకర్త సహకారంతో గుర్తించి జాబితా తయారు చేయాలి.
- సి.ఆర్.పి లు ( కుటుంబ సందర్శన ) 30 కేసులు తప్పకుండా హాజరుకావాలి.
- గ్రామాలవారీగా మరియు హాజరయ్యే పిల్లల వారీగా నెలవారీ యాక్షన్ ప్లాన్ ని తయారు చేసి డి.పి.యం., ఎ.పి.యం లకు అందించాలి.
- ఎదుగుదల లోపాలు గల పిల్లలను గుర్తించి కేస్ హిస్టరీ ఫామ్స్ నింపవలెను.
- గుర్తించిన పిల్లలను నిపుణుల వద్దకు పంపి సంపూర్ణ నిర్ధారణ పరీక్షలు జరిపించవలెను. (ఫిజియోథెరపి , స్పీచ్ థెరఫీ, బుద్ధిమాద్యంత, చూపు లోపం)
- నిపుణుల సలహా మేరకు ఎదుగుదల లోపాలుగల పిల్లలకు రోజువారి కార్యక్రమాల కోసం సహాయం అందించవలెను. తల్లిదండ్రులు థెరపిని క్రమం తప్పకుండా చేసేలా చూడాలి.
- సేవలు అందించిన తరువాత వివరాలు వ్రాసిన నోటుబుక్కు లో తల్లిదండ్రుల సంతకం మరియు గ్రామ సంఘం లీడర్ సంతకం తీసుకోవాలి.
- గుర్తించిన ప్రత్యేక అవసరాలుగల పిల్లలను గ్రామాల నుండి వికాసం కేంద్రాలకు వచ్చేలా చేయవలెను.
- క్రమం తప్పకుండా అవసరానికి అనుగుణంగా ఆసుపత్రులకు వెళ్ళేలా తల్లిదండ్రులకు గుర్తు చేయడం.
- ప్రత్యేక అవసరాలుగల పిల్లలకు అవసరమైన వారికి సహాయ పరికరాలు అందేలా చూడడం, వాడుకునేలా అవగాహన కల్పించడం.
- ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి లబ్ది పొందేలా చూడడం (సర్టిఫికెట్స్, బస్ పాస్, పెన్షన్)

- మనోప్రగతి కార్యక్రమానికి, బుద్ధిమాంద్యత గల పిల్లల తల్లిదండ్రుల సమావేశానికి (15 రోజులకొకసారి) గుర్తించిన ప్రత్యేక అవసరాలు గల పిల్లలు హాజరయ్యేలా చూడాలి.
- ఎస్.ఎస్.ఎ. వారు నిర్వహించే క్యాంపులకు కూడా అవసరమైన వారిని (ప్రత్యేక అవసరాలు వున్న పిల్లలను) తీసుకొని వెళ్ళవలెను.
- ఇమ్యూనైజేషన్ లో కొత్త పిల్లలను గుర్తించి సేవలు అందించే విధంగా చూడాలి.

లైవ్లీ హుడ్ యాక్టివిస్ట (పారా ప్రొఫెషనల్స్) విధులు – భాద్యతలు

- మనోప్రగతి కార్యక్రమంలో ప్రొఫెషనల్స్ కు సహాయం చేస్తూ వారికి సహాయకులుగా పనిచేయాలి.
- ప్రొఫెషనల్స్ఎప్పుడైనా రాకపోతే ప్రొఫెషనల్స్ సూచనల మేరకు మనోప్రగతిలోతెరఫీ సహాయమందించాలి.
- నిపుణుల సలహా మేరకు లోపాలుగల వారికి పునరావాస కార్యక్రమాల కోసం సహాయం అందించవలెను. తల్లిదండ్రులు థెరపిని క్రమం తప్పకుండా చేసేలా చూడాలి.
- గ్రామాలను సందర్శించి నెలకు ప్రతీ NHC మండలంలో 30 మంది వికలాంగులకు పునరావాస సేవలు అందించాలి.
- గృహ సందర్శనలు చేసి వికలాంగులకు తగినట్టుగా అనుకూల వసతులు కల్పించాలి (adaptation)
- సేవలు అందించిన తరువాత వివరాలు వ్రాసిన నోటుబుక్కు లో తల్లిదండ్రుల సంతకం మరియు గ్రామ సంఘం లీడర్ సంతకం తీసుకోవాలి.
- ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి లబ్ది పొందేలా చూడడం (సర్టిఫికెట్స్, బస్ పాస్, పెన్షన్)
- గుర్తించిన ప్రత్యేక అవసరాలుగల పిల్లలను గ్రామాల నుండి వికాసం కేంద్రాలకు వచ్చేలా చేయవలెను.
- క్రమం తప్పకుండా అవసరానికి అనుగుణంగా ఆసుపత్రులకు వెళ్ళేలా తల్లిదండ్రులకు గుర్తు చేయడం.
- మనోప్రగతి కార్యక్రమానికి, బుద్ధిమాంద్యత గల పిల్లల తల్లిదండ్రుల సమావేశానికి (15 రోజులకొకసారి) గుర్తించిన ప్రత్యేక అవసరాలు గల వారందరినీ హాజరయ్యేలా చూడాలి.
- విజయగాథలు వ్రాయాలి.

ప్రొఫెషనల్స్ విధులు – భాద్యతలు

- అవసరమైన వారికి అసెస్మెంట్ మండల స్థాయిలో చేయాలి.
- మనోప్రగతి కార్యక్రమానికి హాయరయ్యి తల్లిదండ్రుల కు కౌన్సిలింగ్ ఇస్తూ పునరావాసం పై శిక్షణ ఇవ్వాలి.
- సి.సి.లకు లేదా క్షేత్ర స్థాయిలో పనిచేసే వారికి అవసరమైన వికలాంగులను ఇతర పునరావాస సంస్థలకు అసెస్మెంట్ కొరకు తీసుకువెళ్ళేలా చూడాలి.
- అవసరమైన వారికి ఉపకరణాలకొరకు సలహా ఇవ్వాలి మరియు ఉపకరణాలను సరిగ్గా వాడుకునేలా చూడాలి.
- అవసరమైన వారు డాక్టర్ సలహా మేరకు మందులు వాడేలా చూడాలి.
- NHC యాకివిస్ట , CBR వర్కర్, లైవ్లీ హుడ్ యాక్టివిస్ట (పారా ప్రొఫెషనల్స్) కు పునరావాస కార్యక్రమాలపై శిక్షణ ఇవ్వాలి.
- బుద్ధిమంద్యత గల పిల్లల తల్లిదండ్రుల సమావేశాన్ని జరిపించాలి. వారికి సలహాలు సూచనలు ఇవ్వాలి. అసోసియేషన్ రిజిస్ట్రేషన్ చేయడంలో సిబ్బందికి సహాయం చేయాలి.

- వ్యక్తిగత కేసు ఫైల్స్ ని ఎప్పటికప్పుడు జాగ్రత్తగా అప్ డేట్ చేయాలి. వికలాంగులలో వస్తున్న మార్పులను రికార్డ్ చేయాలి.
- ప్రొఫెషనల్స్ టీం విజయగాధాలను వ్రాయాలి.
- నెలకు 30 కేసులకు ప్రతీ NHC మండలంలో పునరావాస సేవలు అందించాలి.
- తీవ్ర వికలాంగుల కొరకు గృహ సందర్శనలు చేసి పునరావాస సేవలు అందించాలి.
- మనోప్రగతి లేని రోజు NHCకి హాజరయ్యి NHC యాకివిస్ట్ , CBR వర్కర్, లైవ్లీ హుడ్ యాక్టివిస్ట్ (పారా ప్రొఫెషనల్స్) కి ఉన్న సందేహాలను నివృతి చేయాలి.
- మనోప్రగతి లేని రోజు NHCకి హాజరయ్యి NHC యాకివిస్ట్ కి తక్కువ ధరలో / ఖర్చు లేని వస్తువుల తయారి నేర్పించాలి.
- వికలాంగులకు వృత్తి విద్యలో శిక్షణ ఇవ్వడం లేదా ఇచ్చే సంస్థలను వెళ్ళేలా చూడాలి.

పైన పేర్కొన్న విధంగా వికాసం కేంద్రం కార్యకర్త, సి.బి.ఆర్. వర్కర్, లైవ్లీ హుడ్ యాక్టివిస్ట్ (పారా ప్రొఫెషనల్) మరియు ప్రొఫెషనల్స్ విధులు మరియు బాద్యతలు పాటిస్తూ వికాసం కేంద్రం కార్యకర్త, సి.బి.ఆర్. వర్కర్ మండల వికలాంగుల సమాఖ్యకు మరియు లైవ్లీ హుడ్ యాక్టివిస్ట్ (పారా ప్రొఫెషనల్) మరియు ప్రొఫెషనల్స్ జిల్లా వికలాంగుల సమాఖ్యలకు వారి పనితీరు నివేదికలు సమర్పిస్తూ వికలాంగుల అభివృద్ధికి పాటుపడేలా చూడాల్సిందిగా మండల మరియు జిల్లా వికలాంగుల సమాఖ్యల వారిని ఆదేశించనైనది.

22/4/2016

సంచాలకులు (ఐ.డి. ఫర్ పి.డబ్ల్యు.డి.)

కాపీ

1. పథకసంచాలకులు, డి.ఆర్.డి.ఎ., - అన్ని జిల్లాల గ్రామీణాభివృద్ధి సంస్థలు,
2. ప్రాజెక్టు అధికారి – ఏటూరు నాగారం, సమీకృత గిరిజనాభి వృద్ధి సంస్థ
3. డి.పి.యం. (డిజేబిలిటి), ఏరియా కో-ఆర్డినేటర్ లకు తగు చర్యల నిమిత్తం.

ప్రతులు

1. జిల్లా కలెక్టర్ గారికి తగు సమాచార నిమిత్తం
2. జిల్లా మహిళా సమాఖ్య, జిల్లా వికలాంగుల సమాఖ్యల గారలకు